# శ్రీ హనుమాన్ చాలీసా

## ప్రార్థన

హనుమానంజనా సూను: వాయుపుత్రో మహాబల:
రామేష్ట: ఫల్గుణసఖ: పింగాక్షో ఉ మిత విక్రమ:
ఉదధి క్రమణ శ్చైవ సీతాశోక వినాశక:
లక్ష్మణ ప్రాణదాతాచ దశగ్రీవస్య దర్పహా:
ద్వాదశైతాని నామాని కపీంద్రస్య మహాత్మన:
స్వాపకాలే పఠేన్నిత్యం యత్రాకాలే విశేషత:
తస్య మృత్యు భయం నాస్తి సర్వత్ర విజయీ భవేత్

అతులిత బలధామం స్వర్ణశైలాభ దేహమ్
ధనుజ వనకృశానుం జ్ఞానినా మగ్రగణ్యమ్
సకల గుణ నిధానం వానరాణా మధీశమ్
రఘుపతి ప్రియభక్తం వాతజాతం నమామి

గోష్పదీకృత వారాశిం మశకీకృత రాక్షసమ్
రామాయణ మహామాలా రత్నం వందే ఉనిలాత్మజమ్

యత్ర యత్ర రఘునాధ కీర్తనమ్ తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్
బాష్పవారి పరిపూర్ణ లోచనమ్ మారుతిం నమత రాక్షసాంతకమ్

శ్లో .. బుద్ధిర్బలం యశోధైర్యం నిర్భయత్వ మరోగతా
అజాడ్యం వాక్పటుత్వం చ హనూమత్ స్మరణాద్భవేత్

శ్లో .. ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్

శ్లో .. ధృత్వా సాగర లంఘనం హనుమతో, లంకామదోత్సారణం
తత్రాశోకవనే చ మార్గణ, మథ శ్రీజానకీదర్శనమ్
రామక్షేమ నివేదనం, వనతరు ప్రధ్వంసనం, సంయుగే
రాక్ష స్సంహననం, పురీ ప్రదహనం, రామాయణే సుందరమ్

తా:- హనుమంతుని సముద్రలంఘనము, లంకిణి గర్వభంగము, లంకలో సీతకై అన్వేషణము, సీతా సందర్శనము, రాముని క్షేమమును నివేదించుట,అశోకవన ధ్వంసము, రాక్షససం హారము,లంకా దహనము సుందరకాండములోని విశేషములు.

## హనుమాన్ చాలీసా

శ్రీ గురుచరణ సరోజరజ నిజమన ముకుర సుధారి
వరణౌ రఘువర బిమలయశ జో దాయక ఫల చారి
బుద్ధిహీన తను జాన్కికై సుమిరౌ పవనకుమార్
బలబుద్ధి విద్యాదేహుమోహి హరహు కలేశవికార్

శ్రీ గురుచరణ కమలములోని రజస్సుచే నా మనస్సనే అద్దమును శుభ్రము చేసుకొని ధర్మార్ధ కామమోక్షములను చతుర్విధ పురుషార్ధముల నొసంగు శ్రీరామచంద్రుని విమల కీర్తిని వర్ణించెదను. ఈ శరీరము బుద్ధిహీనతచే గలిగినదని తెలిసికొని పవన కుమారుని స్మరించెదను. ఆతను నాకు బలమును, బుద్ధిని విద్యను ఒసంగుటయే గాక కామాది వికారములవలన గలిగిన క్లేశములను హరించుగాక.

### చౌపాయి

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుంలోక ఉజాగర 1

తా: జ్ఞాన గుణ సాగరుడవైన నీకు జయమగునుగాక! త్రిలోకములను ప్రకాశింపజేయు ఓ కపీశా!నీకు జయమగును గాక!

రామ దూత అతులిత బలధామా అంజని పుత్రపవనసుత నామా 2

తా: రామదూతా!సాటిలేని బలమునకు ఆటపట్టయిన వాడా! అంజనీసుతా!పవనసుతుడను పేరుగలవాడా!

మహావీర విక్రమ బజరంగీ కుమతి నివార సుమతికే సంగీ 3

తా: మహారా!విక్రమస్వరూపా!వజ్రమువంటి శరీరము కలవాడా! చెడ్డబుద్ధిని పోగొట్టువాడా! మంచిబుద్ధిగలవారికి తోడ్పడువాడా!

కంచనవరణ విరాజ సువేశా కాననకుండల కుంచిత కేశా 4

తా: బంగారము వంటి శరీరచ్ఛాయ గలవాడా! మంచి వేషముతో నొప్పిడువాఁడా! కర్ణములకు కుండలములు ధరించు వాడా! జుట్టు ముడి వైచుకొనినవాఁడా!

హాథవజ్ర జౌధ్వజా విరాజై కాంథే మూంజ జనేవూ ఛాజై 5

తా: చేతిలో వజ్రమును, ధ్వజమును గల్గి విరాజిల్లువాడా! స్కంధము నందు ముంజను జందెమును కల్గినవాడా!

శంకరసువన కేసరీనందన తేజప్రతాప మహాజగవందన 6

తా: శంకరుని పుత్రుఁడా! (శివుని వీర్యమున బుట్టినవాడు) కేసరి (అంజని భర్త) తనయా! గొప్ప తేజ ప్రతాపములు గలవాడా! సమస్త జగములచే నమస్కరింపబడువాడా.

విద్యావాన గుణీ అతి చాతుర రామకాజ కరివేకో ఆతుర 7

తా: విద్వాంసుడా! కల్యాణగుణా! చతురత్వము కలవాడా! రామ కార్యమును నెరవేర్చుటకు ఆతురతపడువాడా!

ప్రభుచరిత్ర సునివేకో రసియా రామలఖన సీతా మన బసియా 8

తా: శ్రీ రామప్రభు చరితమును విను రసికుడా! సీతారామ లక్ష్మణులను మనస్సున ధరించువాడా!

సూక్ష్మరూప ధరి సియహిఁ దిఖావా వికట రూప ధరి లంక జరావా 9

తా: సూక్ష్మరూపమును ధరించి సీతకు కనబడితివి. వికట రూపమును ధరించి లంకను కాల్చితివి.

భీమరూప ధరి అసుర సంహారే రామచంద్రకే కాజ సఁవారే 10

తా: భయంకర రూపమును ధరించి, అసురులను సంహరించితివి. రామచంద్రుని కార్యమును నెరవేర్చితివి.

లాయ సజీవన లఖన జియాయే శ్రీ రఘువీర హరషి ఉర లాయే 11

తా: సంజీవిని దీసుకొనివచ్చి లక్ష్మణుని బ్రతికించితివి. దానికి శ్రీ రాముడు సంతసించి నిన్ను హృదయమున హత్తుకొనెను.

రఘుపతి కీన్హీ బహుత బడాయీ తుమ్మమ ప్రియ భరతహి సమభాయీ 12

తా: శ్రీరామచంద్రమూర్తి నిన్ను గొప్పగా బొగడి "సోదరా! నీవు నాకు భరతునితో సమానమయినవాడ" వని పలికెను.

సహస వదన తుమ్హా రో యశగావైఁ అస కహి శ్రీ పతి కంఠ లగావైఁ 13

తా: వేయినోళ్ళ నీ యశమును గానముజేసి శ్రీ రాముడు నిన్ను కౌగలించుకొనెను.

సనకాదిక బ్రహ్మాది మునీశా నారద శరద సహిత అహీశా14

యమ కుబేరదిగపాల జహాఁతే కవి కోవిద కహి స్కై కహాఁతే15

తా: : సనకాది దేవర్షులు, బ్రహ్మాది దేవతలు, మునీశ్వరులు, నారదుడు,సరస్వతి, ఆదిశేషుడు, యమ కుబేరాది దిక్పాలకులు, కవులు, పండితులు మొదలైనవారు నీ యశోగానము నెంతని చేయగలుగుదురు.

తుమ ఉపకార సుగ్రీవ హిఁకీన్హా రామ మిలాయ రాజపద దీన్హా 16

తా: నీవు సుగ్రీవునకు ఉపకారమొనర్చితివి. రామునితో నాతనికి సఖ్యముకావింపచేసి రాజ్య సంపద నిప్పించితివి.

తుమ్హారో మంత్ర విభీషణ మానా లంకేశ్వర భయే సబజగ జానా 17

తా: నీ ఆలోచనలు విభీషణుడంగీకరించి లంకకు రాజయిన సంగతి లోకమంతకు తెలిసినదియే.

యుగ సహస్ర యోజన పర భానూ లీల్యో తాహి మధుర ఫల జానూ 18

తా: రెండు వేల ఆమడల దూరమునున్న సూర్యుని మధుర ఫలముగ భావించి లీలగా గ్రహించితివి.

ప్రభు ముద్రికా మేలిముఖ మాహీఁ జలధి లంఘిగయే అచరజ నాహీఁ 19

తా: శ్రీరామ ముద్రికను నోట నుంచుకొని సముద్రము దాటితివనుటలో ఆశ్చర్య మేమున్నది.

దుర్గమ కాజ జగతకే జేతే సుగమ అనుగ్రహ తుమ్హారే తేతే 20
తా: జగమునందు కష్టమగు కార్యమేది కలదో, అది నీ అనుగ్రహమున సుగమము కాగలదు.

రామ దుఆరే తుమ రఖవారే హోత న ఆజ్ఞా బినుపైసారే 21
తా: నీవు రామద్వారమును గాచువాడవు. నీ యాజ్ఞ లేనిదే లోనికి వెళ్ళుటకు వీలులేదు.

సబ సుఖ లహై తుమ్హారీ శరనా తుమ రక్షక కాహూకో డరనా 22
తా: నిన్నుశరణు వేడిన సమస్త సుఖములు లభించగలవు. నీవు రక్షకుడవుగా నుండగా నెవరకీ భయపడవలసిన పనిలేదు.

ఆపన తేజ సమ్హారో ఆపై తీనోఁ లోక హాంక తే కాంపై 23
తా: నీ తేజమును సంబాళించు కొనువాడవు నీవే! ఒక్కకేక వేసిన మూడు లోకములు వణికిపోవును.

భూత పిశాచ నికటి నహిఁఆవై మహా వీర జబనామ సునావై 24
తా: మహా వీరా! నీ నామమును విన్నచో భూతప్రేత పిశాచములు దగ్గరకు రాజాలవు.

నాసై రోగ హరై సబ పీరా జపత నిరంతర హనుమత వీరా 25
తా: నిరంతరము వీర హనుమానుని జపించినచో సమస్త రోగములు, సమస్త పీడలు తొలగును.

సంకటసే హనుమాన ఛుడావై మన క్రమ వచన ధ్యాన జో లావై 26
తా: మనోవాక్కాయములచే నెవడు హనుమంతుని ధ్యానించునో, వాని నతడు సమస్త సంకటములనుండి బయట పడవేయును.

సబ పర రామ తపస్వీ రాజా తినకే కాజ సకల తుమ సాజా 27
తా: రాముడు రాజులందరకు మకుటము వంటివాడు. తాపసు లందరకు ప్రభువు వంటివాడు. ఆయన కార్యములనన్నింటినీ నీవు చక్కగా సవరించుచుందువు.

ఔర మనోరథ జో కో యి లావై తాసు అమిత జీవన ఫల పావై 28

తా: ఎవరు ఏయే మనోరథము గలిగి యున్ననూ వారికి జీవన ఫలిత మమితముగ లభించును.

చారోం యుగ పరతాప తుమ్హారా హై పరసిద్ధ జగత ఉజియారా 29

తా: నీ ప్రతాపము నాలుగు యుగములలోను కలదనుట ప్రసిద్ధము. దానిచే జగత్తు ఉజ్వలమైనది.

సాధు సంతకే తుమ రఖవారే అసుర నికందన రామ దులారే 30

తా: సాధు సజ్జనులను నీవు రక్షించు చుందువు. అసురలను జంపి రామునకు ప్రియుడవయితివి.

అష్ట సిద్ధి నౌనిధికేదాతా అస వర దీన జానకీ మాతా 31

తా: అష్టసిద్ధులను, నవనిధులను నొసంగు వాడవను వరము నీకు జానకీదేవి యొసంగెను.

రామ రసాయన తుమ్హారే పాసా సాదర తుమ రఘుపతికే దాసా 32

తా: రామరసాయనము నీ యొద్ద గలదు. నీవు రామ చంధ్రునకు శ్రద్ధాళుడవైన దాసుడవు.

తుమ్హారే భజన రామకో పావై జన్మ జన్మకే దుఖ బిసరావై 33

తా: నిన్ను ప్రార్థించిన శ్రీ రాముడు సంతసించును. జన్మాంతర దు:ఖములు నశించును.

అంతకాల రఘువరపుర జాయీ జహాం జన్మ హరిభక్తకహాయీ 34

తా: ఎచ్చట జన్మించిననూ హరిభక్తులని పిలువబడుదురు. శ్రీ రాముని పురమునకు అంత్యకాలమున బోవుదురు.

ఔ ర దేవతా చిత్త న ధరయీ హనుమత సేయి సర్వసుఖకరయీ 35

తా: ఇంకొక దేవతను చిత్తమున ధరింపక హనుమంతుని సేవించిన సర్వసుఖముల నాతడొనగూర్చును.

సంకట హటై మిటై సబ పీరా జో సుమిరై హనుమత బల వీరా 36

తా: బల వీరుడగు హనుమంతుని తలచిన సంకటములు పీడలు కష్టములు నశించును.

జై జై జై హనుమాన గోసాయీ౯ కృపా కరో గురుదేవ కీ నాయీ 37

తా: హనుమత్ప్రభువునకు జేజేలు! శ్రీ గురుదేవుని వలె కృపజూడుము.

జో శతబార పాఠకర కోయీ ఛూటహిబంది మహాసుఖహోయీ 38

తా: దీనిని నూరుసార్లు ఎవరు పఠనము చేయుదురో వారికి బంధములు వీడి సుఖములు కలుగును.

జోయహ పఢై హనుమాన చాలీసా హోయీ సిద్ధి సాఖి గౌరీసా 39

తా: హనుమాన్ చాలీసా యను యీ స్తోత్రము నెవరు పఠంచెదరో వారికి పార్వతీ పరమేశ్వరుల సాక్షిగా సిద్ధి కలుగును.

తులసీదాస సదా హరిచేరా కీజైనాథ హృదయ మహ౯ డేరా 40

తా: తులసీదాసు ఎల్లప్పుడూ హరిదాసే. ఓ నాథ! నీవు నా హృదయములో నుండుము.

దోహా: పవన తనయ సంకట హరణ మంగళ మూరతి రూప్

రామలఖన సీతా సహిత హృదయ బసహు సురభూప్

ఓ మంగళరూపా! సీతా రామలక్ష్మణ సహితుడవయి సమస్త సేవలతో నీవు నా హృదయమున నుండుము.

శ్లో .. రామాయ, రామభద్రాయ, రామచంద్రాయ వేధసే

రఘునాథాయ నాథాయ సీతాయా: పతయే నమ:

శ్రీ రాజా రామచంద్రజీకీ జై

హనుమాన్ చాలీసా సంపూర్ణము